https://trinetnews.com/

# ట్రైనెట్ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

తాజా తెలుగు వార్తలు

ప్రతి 3 గంటలకు

98497 67747 | 9494184136

10 AM TO 1 PM

సంపుటి: 01 / సంచిక:24 / పేజీలు :02 / వెల:2/రూ / ఎడిటర్: వెంకటేశ్వర్లు రాపోలు / బుధవారం, సెప్టెంబర్ 09,2026



## బీఆర్ఎస్ సభ్యుల సస్పెన్షన్.. ఈ సెషన్ మొత్తం సస్పెండ్ చేస్తూ తీర్మానం

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు09

అసెంబ్లీ సమావేశాల తొలి రోజు నుంచే రేవంత్ ప్రభుత్వం నిర్బంధకాండ కొనసాగుతోంది. హామీల అమలుపై ప్రశ్నించినందుకు తొలిరోజే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై దాడి చేయించింది. ఇవాళ మహిళా ఎమ్మెల్యేలపై దాడి ఘటనలపై నిలదీసినందుకు సభ నుంచి సస్పెన్షన్ వేటు వేసింది. 17 మంది బీఆర్ఎస్ సభ్యులను సస్పెండ్ చేశారు. ఈ సెషన్ ముగిసేంత వరకు ఈ సస్పెన్షన్ కొనసాగుతోందని తీర్మానం చేశారు. దీనిపై మిగతా బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన చేపట్టారు. సభ లోపలే తమ నిరసనను కొన సాగిస్తున్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్నారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బుధవారం నాడు తమ ఎమ్మెల్యేలు ప్రవేశపెట్టిన వాయిదా తీర్మానంపై చర్చకు అనుమతించాలని కోరుతూ బీఆర్ఎస్ సభ్యులు పట్టుబట్టారు. మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరుపై ఇచ్చిన వాయిదా తీర్మానంపై వెంటనే చర్చ చేపట్టాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. 'వీ వాంట్ జస్టిస్' అంటూ సభలో తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ క్రమంలో పోడియం వద్దకు వెళ్లి ఆందోళన చేపట్టారు. మహిళా ఎమ్మెల్యేల పట్ల జరిగిన ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ సభ్యులపై సస్పెన్షన్ వేటు వేశారు.



కేటీఆర్, హరీశ్‌రావుపై కొనసాగుతున్న

## కేసుల పరంపర.. మహిళా కానిస్టేబుళ్లతో ఫిర్యాదు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు09


కేటీఆర్, హరీశ్‌రావుపై కాంగ్రెస్ ప్రభుత్వం వేధింపులు కొనసాగుతున్నాయి. తాజాగా వారిపై మరో కేసు నమోదు చేశారు. మహిళా కానిస్టేబుల్ ఫిర్యాదుతో ఈ కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది.సోమవారం నాడు అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యేందుకు వచ్చేందుకు నల్ల టీషర్టుల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రావడంతో వారిని పోలీసులు అడ్డుకున్న సంగతి తెలిసిందే. నల్ల టీషర్టుతో అసెంబ్లీ లోపలికి అనుమతించకపోవడంతో మెయిన్ గేటు ఎదురుగా టీషర్టు విప్పి హరీశ్‌రావు నిరసన తెలిపారు. ఈ కారణంతోనే కేటీఆర్, హరీశ్‌రావుపై మహిళా కానిస్టేబుల్‌తో ఫిర్యాదు చేయించి కేసు పెట్టారు కాగా, సోమవారం అసెంబ్లీ ప్రాంగణం వద్ద జరిగిన ఉద్రిక్తతల నేపథ్యంలో ఇప్పటికే కేటీఆర్, హరీశ్‌రావుపై పలు కేసులు నమోదు చేశారు. పోలీసు అధికారులపై దాడి చేసి దూషించారనే ఆరోపణలతో హరీశ్‌రావు, కేటీఆర్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులపైనా కేసులు నమోదు చేశారు. డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ ఎం బాలస్వామి ఫిర్యాదు మేరకు కేటీఆర్, హరీశ్ రావు, సుధీర్ రెడ్డి, గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, జగదీశ్ రెడ్డి, శంబీపూర్ రాజు, సునీతా లక్ష్మారెడ్డి, కోవా లక్ష్మి, సబితా ఇంద్రారెడ్డి, సంజయ్, విజేయుడు, తాత మధు, నవీన్ కుమార్ రెడ్డి సహా మొత్తం 15 మందిపై సైఫాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు.

## జంబలకిడి పంబ

### ఇది సీఎం రేవంత్ రెడ్డి చూపిస్తున్న కొత్త సినిమా!

సాధారణంగా నిరసనలు, ధర్నాలు, హర్తాళ్లు జరిగినప్పుడు పోలీసులు అడ్డుకుంటారు. వారిని కట్టడిచేసే ప్రయత్నం చేస్తారు. మగవాళ్లు ఉంటే మగ పోలీసులు, మహిళలు ఉంటే ఆడ పోలీసులు అక్కడ డ్యూటీ చేస్తారు.





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు09

అది చట్టం. కానీ కొత్త ప్రభుత్వంలో ఈ రెండూ రివర్స్ గేర్ తీసుకున్నాయి. పురుష శాసన సభ్యులను లోపలికి వెళ్లనివ్వకుండా ఆపేందుకు ప్రత్యేక బృందాలను పిలిపించి మరీ మహిళా పోలీసుల్ని కంచెలా ఏర్పాటు చేసిందీ ప్రభుత్వం. ఈ విషయం ఇద్దరికీ ఇబ్బంది కలిగించేదే అయినా అటు శాసన సభ్యులు, ఇటు మహిళా పోలీసులు ఎవరి డ్యూటీ వారు చేయక తప్పని పరిస్థితి ఏర్పడింది. ఆ సంగతి అటుంచితే, ఇటు మహిళా శాసన సభ్యుల విషయంలోనూ అదే పోకడ. వారిని ఆపింది మగ పోలీసులు! కేవలం ఆపడంతో అక్కడ వారి పని పూర్తయితే ఒక రకంగా ఉండేది. అంతకు మించి అతి చేశారు.సగటు మహిళలతో చూపినట్టే, తమ సహజ దురుసు అహంకార ప్రవర్తనను రెండు దశాబ్దాలకు పైగా రాజకీయాల్లో పనిచేసిన సీనియర్ శాసన సభ్యుల పట్లా ప్రదర్శించారు. ఏకంగా హోమ్ శాఖ మంత్రిగా పనిచేసిన సబితా ఇంద్రారెడ్డినే జుట్టు పట్టుకుని ఈడ్చారు. సునీతమ్మలాంటి సీనియర్ నేతను చీరలాగి చిన్న బుద్ధిని చూపించుకున్నారు. అయితే ఇక్కడ పోలీసులు ఎప్పుడూ యాక్టర్లు మాత్రమే. కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం... అంతా ఆ శాఖా మాత్యులదే అన్న విషయం అందరికీ తెలిసిందే! మహిళకు గౌరవాన్ని తెచ్చిపెట్టే అసలైన చట్టాన్ని తుంగలో తొక్కి, ఈ కొత్త సంప్రదాయాలకు తెరలేపిన ఘనత ఈ ముఖ్యమంత్రికే సాధ్యం. ఆ రకంగా అయినా తెలంగాణలో తనది తొలి ముద్ర కావచ్చన్న ఆశ ఉండి ఉండొచ్చు... అదీ చెప్పలేం. ఇంతకీ, ఈ ఆలోచన ఎలా వచ్చిందనేదే తెలియాల్సిన విషయం. ముందు రోజు జంబలకిడి పంబ సినిమా చూసి, పొరుగు రాష్ట్రపు బాసిజాన్ని కాపీ కొట్టినట్టే... ఈ సినిమానీ తన పరిధి మేరకు ఇంప్లిమెంట్ చేసే ప్రయత్నం జరిగినట్టు కనిపిస్తున్నది. లోగుట్టు పెరుమాళ్లకే ఎరుక!



### మా ఫొటోలను మార్ఫింగ్ చేసి వాడుతున్నారు.. మీడియాతో చిట్‌చాట్‌లో కేటీఆర్

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు09

రేవంత్ సర్కార్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యలపై చర్చించడం చేతగాక తమపై అక్రమ కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. బుధవారం నాడు అసెంబ్లీ సమావేశాలకు ముందు మీడియాతో చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. మా ఫొటోలను ఏఐ ఉపయోగించి మార్ఫింగ్ చేసి వాడుతున్నారని అన్నారు. ఫొటోల మార్ఫింగ్‌పై సైబర్ క్రైమ్‌లో ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఇదిలా ఉంటే కేటీఆర్, హరీశ్‌రావుపై కేసుల పరంపర కొనసాగుతోంది. సోమవారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా టీషర్ట్‌లు విప్పారని మహిళా కానిస్టేబుల్‌తో రేవంత్ ప్రభుత్వం ఫిర్యాదు చేయించింది. ఈ మేరకు వారిపై కేసులు పెట్టించింది.





## విద్యార్థికి నోటీసులు ఇస్తారా? మెజిస్ట్రేట్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం

న్యూఢిల్లీ:ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు09

గ్రేటర్ నోయిడా మెజిస్ట్రేట్‌పై సుప్రీంకోరు ఆగ్రహం వ్యక్తం చేసింది. జూలైలో జరిగిన కాక్రోచ్ జనతా పార్టీ నిరసనలో పాల్గొన్న సెకండ్ ఇయర్ విద్యార్థికి మెజిస్ట్రేట్ నోటీసు ఇవ్వడాన్ని అత్యున్నత న్యాయస్థానం తప్పుపట్టింది. సీజేపీ ఆందోళనల్లో పాల్గొన్న విద్యార్థులపై నమోదు అయిన కేసులన్నీ కొట్టివేయాలని సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా.. ఎలా ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ నోటీసులు ఇచ్చారని కోర్టు ప్రశ్నించింది. విద్యార్థులపై ఎటువంటి చర్యలు అవసరం లేదని స్పష్టంగా ఆదేశించామని, నోటీసులు ఇవ్వడానికి మెజిస్ట్రేట్‌కు ఎంత ధైర్యం అని సుప్రీం పేర్కొన్నది. సీజేఐ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ, జస్టిస్ వీ మోహనతో కూడిన ధర్మాసనం ఈ కేసులో స్పందిస్తూ.. నిరసనకారులపై ఎటువంటి క్రిమినల్ చర్యలు తీసుకోవద్దు అని తమ ఆదేశాల్లో స్పష్టం చేసినట్లు చెప్పింది.

# ఇది BRS సస్పెన్షన్ కాదు..

# ప్రజా సమస్యలపై కాంగ్రెస్ సస్పెన్షన్..



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు09

అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ సభ్యుల సస్పెన్షన్‌పై హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు. ఇది దీ=ా సస్పెన్షన్ కాదు.. ప్రజా సమస్యలపై కాంగ్రెస్ సస్పెన్షన్ అని విమర్శించారు. ప్రజలు "మా సమస్య గురించి మాట్లాడండి" అంటుంటే.. రేవంత్ రెడ్డి మాత్రం దీ=ాని బయటకు పంపండి అంటున్నాడని అన్నారు.రాజకీయవార్తలుచదవండినియంతృత్వం ఎంత పెరిగితే.. ప్రజా తిరుగుబాటు అంత బలపడుతుంది అన్న విషయం గుర్తుంచుకో రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు హెచ్చరించారు.మహిళా ఎమ్మెల్యేలపై దాడి ఘటనలపై నిలదీసినందుకు సభ నుంచి సస్పెన్షన్ వేటు వేసింది. 17 మంది బీఆర్ఎస్ సభ్యులను సస్పెండ్ చేశారు. ఈ సెషన్ ముగిసేంత వరకు ఈ సస్పెన్షన్ కొనసాగుతోందని తీర్మానం చేశారు. దీనిపై స్పీకర్‌ను కలిసేందుకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో స్పీకర్ అపాయింట్‌మెంట్ కోసం ప్రతిపక్ష నేతచాంబర్‌లోఎదురుచూస్తున్నారు.అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ సభ్యుల సస్పెన్షన్‌పై హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు. ఇది దీ=ా సస్పెన్షన్ కాదు.. ప్రజా సమస్యలపై కాంగ్రెస్ సస్పెన్షన్ అని విమర్శించారు. ప్రజలు "మా సమస్య గురించి మాట్లాడండి" అంటుంటే.. రేవంత్ రెడ్డి మాత్రం దీ=ాని బయటకు పంపండి అంటున్నాడని అన్నారు.రాజకీయ వార్తలు చదవండినియంతృత్వం ఎంత పెరిగితే.. ప్రజా తిరుగుబాటు అంత బలపడుతుంది అన్న విషయం గుర్తుంచుకో రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు హెచ్చరించారు.

## ఆత్మకూరులో షోలంకి సుభాష్ కి ఘన నివాళులు

ట్రైనెట్ న్యూస్, యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు09:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి ఇతర ప్రాంతం నుంచి పని కోసం వచ్చి, ఇక్కడే ఆత్మకూరు మెయిన్ రోడ్డుపై బీటీ కమ్మరి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న షోలంకి సుభాష్ (46) మృతి చెందడం బాధాకరం.వారి మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు ఉగ్గె నరేష్ , ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు నోముల యాదగిరి,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు గట్టు రాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించడం జరిగిందని అన్నారు.



# నేను పరారీలో లేను..

## అందుకే భారత్‌కు రాలేకపోతున్నా..!

:

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు09



తనను పరారీలో ఉన్న వ్యక్తిగా పిలువడంపై ప్రముఖ వ్యాపారవేత్త ( విజయ్ మాల్యా ( మండిపడ్డారు. తాను కావాలనే బ్రిటన్ (లో ఉండిపోలేదని స్పష్టంచేశారు. బ్రిటన్ నుంచి బయటకు వెళ్లేందుకు ప్రస్తుతం తనకు చట్టపరమైన అనుమతి లేదని అన్నారు. 1992 నుంచి బ్రిటన్‌లో శాశ్వత నివాస హక్కుతో ఉంటున్నానని మాల్యా చెప్పారు. భారత్‌కు రావాలన్నా ప్రస్తుత పరిస్థితుల్లో తాను దేశం విడిచి వెళ్లలేనని 'ఎక్స్'లో పేర్కొన్నారు. తన విషయంలో భారత ప్రభుత్వం వ్యవహరించిన తీరు తీవ్ర అన్యాయమనిపేర్కొన్నారు.కాగాకింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ రుణాల వ్యవహారంలో మాల్యా చాలాకాలంగా న్యాయపరమైన చిక్కులు ఎదుర్కొంటున్నారు. కింగ్‌ఫిషర్ భారీ నష్టాల్లో కూరుకుపోయి బ్యాంకుల రుణాలు చెల్లించలేకపోయిన సమయంలో 2016 మార్చిలో ఆయన భారత్ నుంచి బ్రిటన్‌కు వెళ్లారు. బ్యాంకుల కన్సార్టియంకు దాదాపు రూ.9,000 కోట్ల బకాయిలు ఉన్నట్లు కేసులు నమోదయ్యాయి. 2019లో ముంబై ప్రత్యేక కోర్టు ఆయనను పరారీలో ఉన్న ఆర్థికనేరగాడిగా ప్రకటించింది.మాల్యాను భారత్‌కు తీసుకొచ్చేందుకు 2017లో కేంద్ర ప్రభుత్వం బ్రిటన్ సర్కారు అనుమతి కోరింది. అదే ఏడాది లండన్‌లో ఆయన అరెస్టయ్యారు. తర్వాత బెయిల్ లభించినా బ్రిటన్ విడిచి వెళ్లకూడదన్న షరతు విధించారు. భారత్‌కు అప్పగించాలన్న దిగువ కోర్టు నిర్ణయాన్ని మాల్యా హైకోర్టులో సవాల్ చేశారు. అక్కడా చుక్కెదురైంది. బ్రిటన్ సుప్రీంకోర్టుకు వెళ్లేందుకు అనుమతి కూడా లభించలేదు. అయినా ఆయన భారత్‌కు తిరిగి రాలేదు. అప్పగింతకు అడ్డుగా మరో గోప్యమైన న్యాయపరమైన అంశం ఉందని భారత ప్రభుత్వం గతంలో సుప్రీంకోర్టుకు తెలిపింది.ఇదే సమయంలో తనను బ్రిటన్ నుంచి బయటకు వెళ్లనివ్వడం లేదని మాల్యా చెబుతున్నారు. ఇటీవల బాంబే హైకోర్టులోనూ ఇదే విషయాన్ని ఆయన తరఫు న్యాయవాదులు వెల్లడించారు. భారత్‌కు ఎప్పుడు వస్తారో చెప్పాలని కోర్టు కోరగా.. బ్రిటన్ కోర్టుల ఆంక్షల వల్ల ఇంగ్లండ్, వేల్స్ నుంచి బయటకు వెళ్లలేమని తెలిపారు. మాల్యా పాస్‌పోర్టు కూడా రద్దయిందని చెప్పారు. కింగ్‌ఫిషర్ రుణాల విషయంలో బ్యాంకులు అసలు బకాయిల కంటే ఎక్కువ మొత్తాన్ని ఇప్పటికే రికవరీ చేశాయని మాల్యా తరఫు న్యాయవాదులు కోర్టులో వాదించారు.

# శాసనమండలి నుంచి బీఆర్ఎస్ వాకౌట్..

## ఎథిక్స్ కమిటీ విచారణకు ఇద్దరి నేతల వ్యవహారం

- తాతా మధు, నవీన్ రెడ్డిలను సభ నుంచి సస్పెండ్ చేసిన మండలి ఛైర్మన్
- సస్పెన్షన్ తీర్మానంపై డివిజన్ ఓటింగ్ నిర్వహించాలన్న బీఆర్ఎస్ సభ్యులు
- ఓటింగ్‌కు నిరాకరించిన ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు09

తెలంగాణ శాసనమండలిలోనూ రాజకీయ సెగలు తీవ్ర స్థాయికి చేరాయి. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్ రెడ్డిలను మిగిలిన సమావేశాల కాలానికి సస్పెండ్ చేయడం మండలిలో దుమారం రేపింది. మండలిలో ఈ ఇద్దరు సభ్యుల సస్పెన్షన్ ప్రతిపాదనపై ప్రభుత్వం తీర్మానం ప్రవేశపెట్టగా... దానిపై 'డివిజన్ ఓటింగ్' నిర్వహించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు పట్టుబట్టారు. అయితే ఓటింగ్‌కు మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి నిరాకరించడంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు కాంగ్రెస్ ప్రభుత్వ ధోరణిని ఖండిస్తూ సభ నుంచి వాకౌట్ చేశారు.మరోవైపు, అసెంబ్లీ గేటు వద్ద నిరసనల సందర్భంలో శాసనసభ స్పీకర్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలతో పాటు మహిళల ఎదుట దుస్తులు విప్పి నిరసన తెలిపారనే కారణాలతో వీరిద్దరిపై చర్యలు తీసుకోవాలని ఎథిక్స్ కమిటీకి మండలి ఛైర్మన్ రిఫర్ చేశారు.





# ఇది బీఆర్ఎస్ సస్పెన్షన్ కాదు

## ప్రజా సమస్యలపై వేసిన సస్పెన్షన్ వేటు: హరీశ్ రావు

**అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ సభ్యులను సస్పెండ్ చేసిన స్పీకర్**

**బీఆర్ఎస్ సభ్యులను కక్షపూరితంగా సస్పెండ్ చేశారన్న హరీశ్**

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు09

ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్నామనే భయంతోనే కుట్రలు చేస్తున్నారని మండిపాటు తెలంగాణ శాసనసభ నుంచి బీఆర్ఎస్ సభ్యులను ఈ సెషన్ ముగిసేంత వరకు సస్పెండ్ చేయడంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. సస్పెన్షన్ కు గురైన తర్వాత మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఈ చర్య బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై వేసిన వేటు కాదని, తెలంగాణ ప్రజల సమస్యలపై చేసిన సస్పెన్షన్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ హక్కుల కోసం, మహిళా ఎమ్మెల్యేలపై జరిగిన దాడి ఘటనలపై అసెంబ్లీ వేదికగా ప్రభుత్వాన్ని నిలదీస్తున్నందుకే కక్షపూరితంగా సస్పెండ్ చేశారని మండిపడ్డారు."ప్రజలేమో 'మా సమస్యలపై మాట్లాడండి' అని అడుగుతుంటే... రేవంత్ రెడ్డి మాత్రం 'సభ నుంచి బీఆర్ఎస్‌ను బయటకు తోసేయండి' అని మార్షల్స్‌ను ఆదేశిస్తున్నారు" అని హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్నామనే భయంతోనే ప్రతిపక్షం గొంతు నొక్కే కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. నియంతృత్వం ఎంత పెరిగితే.. ప్రజా తిరుగుబాటు అంత బలపడుతుంది అన్న విషయాన్ని రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలి అని ఆయన హెచ్చరించారు.



# పాలకుల దుర్నీతిని ఎండగడుతూ..

# కాళోజీ స్ఫూర్తితో ముందుకు సాగాలి..

**యువతకు కేసీఆర్ పిలుపు**

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు09

'అవనిపై జరిగేటి అవకతవకలు జూచి ఎందుకో నా హృదిని ఇన్ని ఆవేదనలు?' అంటూ, తోటి సమాజం ఎదుర్కొంటున్న కష్టాలను తన కన్నీటితో కలిపి పంచుకున్న తెలంగాణ మనసు కవి, ప్రజాకవి పద్మవిభూషణ్, కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కే.చంద్రశేఖర్ రావు వారికి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కాళోజీతో తనకున్న అనుబంధాన్ని కేసీఆర్ స్మరించుకున్నారు.నావస్త్రతెలంగాణ జన జీవితానికి పర్యాయపదంగా నిలిచిన కాళోజీ జీవన ప్రస్థానమంతా, తెలంగాణ భాషను, యాసను, మేళవించి తెలంగాణ ఆత్మగౌరవప్రకటనదిశగాసాగిందనికేసీఆర్ అన్నారు. తెలంగాణ సాధన కోసం తాను ప్రారంభించినమలిదశపోరాటంలో..'దోపిడిచేసే ప్రాంతేతరులను దూరం దాకా తన్ని తరుముతం, ప్రాంతం వాడే దోపిడి చేస్తే ప్రాణంతోనే పాతర వేస్తం' అనే స్ఫూర్తి ఇమిడివున్నదనికేసీఆర్ తలిపారు.పాలకుల అన్యాయం అక్రమాల పై ధిక్కారమే తన నైజమని చాటిన కాళోజీ సాహిత్య స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శనీయమన్నారు. కాళోజీ నారాయణ రావు కృషిని గౌరవిస్తూ వారి జయంతిని నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం"తెలంగాణభాషా దినోత్సవం"గా ప్రకటించిందని గుర్తు చేశారు.తెలంగాణ సాహిత్య రంగంలో విశేష కృషి చేసిన కవులు,రచయితలనుప్రతిఏటా"కాళోజీనారాయణరావు"పురస్కారాలతోసత్కరించేసాంప్రదాయాన్నిప్రారంభించామన్నారు.ఎరి పేరుతో కాళోజి నారాయణ రావు ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం నెలకొల్పామని కేసీఆర్ గుర్తు చేశారు.రాష్ట్రం తో పాటు దేశవ్యాప్తంగా కొనసాగుతున్న పాలకుల దుర్నీతిని ఎండగడుతున్న యువత, కాళోజీ స్ఫూర్తితో ముందుకు సాగాలని కేసీఆర్ పిలుపునిచ్చారు.